శ్రీ ర స్తు.

# భర్తృహరి-నీతిశతకము

క॥ అచ్ఛము దిక్కాలాద్యన । వచ్ఛిన్నానంత చిద్విభవఘనం బునిజ । స్వచ్ఛానుభూతిమానము । సచ్ఛాంతము తేజమైన జనమిము దలంతున్ ॥

## ౧ - మూర్ఖపద్ధతి.

తే॥ బోద్ధలగువారు మత్సరపూర్ణమతులు । ప్రబలగర్వవిదూషితుల్ ప్రభువులెన్న । నితరమనుజుల బోధోపహతులుగాన । భావమున జీర్ణమయ్యె సుభాషితంబు॥ ౧ క॥ తెలియని మనుజుని సుఖముగఁ । దెలుపందగు సుఖతరముగఁ దెలుపఁగవచ్చున్ । దెలిసినవానిం దెలిసియుఁ । దెలియని నరుఁ దెల్పఁ బ్రహ్మదేవునివశమే ॥ ౨ చ॥ మకరముఖాంతరస్థమగు మానికమున్ బెకలింపవచ్చుఁ బా । యక చలదూర్మికా నికరమైన మహోదధి దాఁటవచ్చు మ । స్తకమునఁ బూవుదండవలె సర్పమునైన భరింపవచ్చు మ । చ్చిక ఘటియింప మూర్ఖజన చిత్తముఁ దెల్పనసాధ్యమేరికిన్ ॥ ౩ తే॥ తివిరి యిసుమునఁ దైలంబుఁ దీయవచ్చుఁ । దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చుఁ దిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చుఁ । జేరి మూర్ఖుల మనము రంజింపరాదు ॥ ౪ మ॥ కరిరాజున్ బిసతంతు సంతతులచేఁ గట్టన్ విజృంభించువాఁ డురువజ్రంబు శిరీషపుష్పములచే నూహించు భేదింపఁ దీ । పిరచింపన్ లవణాబ్ధికిన్ మధుకణం బొప్పింపఁ బ్రవర్తించు । నిద్ధరణిన్ మూర్ఖులఁ దెల్పు నెవ్వఁడు సుధాధారానుకారోక్తులన్ ॥ ౫ తే॥ స్వవశము హితంబు మూఢత కాచ్ఛాదనంబు । గాఁగనీగతి నిర్మించె కమల భవుఁడు । సర్వవిదులగు సుజనుల సభలలోన । మౌనమొకటి భూషణము మూఢమానవులకు ॥ ౬ చ॥ తె

గుణమ్ము గ్రహించి బాగింప - బాయుత మోహమందుఁ జనదాఁకిలి దాని
కిఁ జెలఁగనున్నగో - మాయువు దానుజూచి పరిమార్పక సింగము దంతి
గూల్చునే - చాయల నెల్లవారు నిజసత్త్వసమాన ఫలార్థులే కదా॥ ౧౨
ఉ॥ వాలము ద్రిప్పనేలఁ బడి వక్త్రముఁ గుక్షియుఁ జూపుఁ గ్రిందటం - గా
లిడుఁ ద్రవ్వఁ బిండదునికై ట్టిదుటన్నుసకంబు రిభద్రిశుం - దాలను శాలితం
దుల గుళంబులు చాటువచశ్శతంబుచే - నోలి భుజించు ధైర్యగుణయు
క్తిగఁ జూచు మహోన్నతస్థితిన్ ॥ ౧౩. తే॥ పాశిలోకంబు సంసారప
తితమగుట - వసుధపై గిట్టిపుట్టని వాఁడు గలఁడె - దానిజన్మంబు సఫల
మెవ్వానివలన - వంశమధికోన్నతి వహించు వన్నె కెక్క ౧౪. తే॥
కుసుమగుచ్ఛంబునకుఁ బోలెఁ బొసఁగు శౌర్య - మానవంతునకివి రెండు
మహితగతులు - సకలజనమస్తక ప్రదేశములనైన - వనమునందైన
జీర్ణభావంబుగనుట॥ ౧౫. చ॥ గురుముఖ్యులగల రేవురార్యవరశుభాంగు
ళీచరుల్వారిలో - వరవికాంతివిహారి రాహువెపుడున్వైరంబుఁ గైయండు
భా - స్వరుల న్భాస్కరయామినీచరుల నే బాధించుచున్నాఁడు స - త్వ
రశన్మస్తకశేషమూర్తియగునాదైత్యుండు గర్వంబునన్ ॥ ౧౬. మ॥
భువనశ్రేణి వహించు శేషుఁడు ఫణాభోగంబుపై సంతతం - బవలీలన్బరి
యించుఁ బృష్ఠమునఁ గూర్మాధీశ్వరుండాతని - న్ధవళక్రోడవశాత్ముఁ జే
యునతన్నిఁ వారాశియశాంతిచే - నవురాధీర చరిత్రసంపదల సంఖ్యా
తపరిభావోన్నతుల్॥ ౧౭. చ॥ సమధిక భీషణజ్వలన జాలవినిర్గమదుస్స
హంబుచే - సమదసురేంద్రముక్త కులిశక్షతిచేనుచితంబ్రుప్రాణఘూ ।
తముహిమవత్కుమారునకుఁ దండ్రినిశాతశతారపాతభే - దమునను
నుఁగుచున్నతఁడేదా జలరాశిఁ తొలంగనహాఁమే॥ ౧౮. తే। అర్క
కాంతమచేతనంబయ్యుపవిత్ర - పాదములుసోఁకినంత నెప్రజ్వరిల్లుఁ -
గాననవమానచింతఁ జెందయిన శతృకృత తిరస్కారమెట్లు సహింపనే
ర్చు॥ ౧౯. క॥ విదళింపనుఱుకుసింగవుఁ - గొదమయుమదమలిన గండ
కుంజరములపై - నైబదిల శాలికైనజను - గద తేజోనిధికి వయసు కార

౪-అర్థపద్ధతి

ఉ॥ జాతిదొలంగుఁగాత గుణశక్తి రసాతల సీమకుంజనుం - గాత
కులంబు బూదియగుఁ గాతనగంబున నూఁడి శీలమున్ - బాతముఁ జెందుఁ
గాత బహుభంగుల విక్రమ మూసిమేలు - విఖ్యాతగుణంబు లెల్లఁ దృ
ణకల్పము లొక్క ధనంబు లేవడిన్॥ 3౧-క॥ ఏనరునకు విత్తముగల -
వాఁడరుఁ గులీనుఁ డధికుఁ డార్యుఁ డతండే - ధీనిధి ధన్యుఁడు నేర్పరి నా
నాగుణగణము కాంచనంబుననిలుచున్॥ 3౨. మ॥ యతిసంగంబున బో
యెఁ బాదరము చేరాజ్యాభర్త దుర్మంత్రిచే - శ్రుతిహానిం ద్విజుఁ డన్వ
యంబు ఖలుచేఁ గావ్రాప్తి చేశీలము - ధృతిచే మిత్రిత కూఁపు లేమిఁ గృ
షి మద్య ప్రాప్తిచే సిగ్గు - దుర్మతిచే సంపదులున్నశించుఁ జెడు నర్థంబు
ప్రమాదంబునన్॥ 33_ క॥ దానము భోగము నాశము - పూనికతో
మూఁడు గతులు భువి ధనమునకున్ - దానము భోగము నెఱుఁగని - ధీ
నునిధనమునకు గతి తృతీయమె పోసుఁగున్॥ 3౪ ఉ॥ శాణవిఘృష్ట రత్న
ము మశస్త్రవిహతుండగు శూరుఁడున్ మద - క్షీణగజంబు సైకత విశిష్ట
శరన్నదియున్ మదహ్రస్వ - ప్రాణవిభుండు చండసురతాలస బాలికయున్
ధనైకవి - శాణన శూరులుంగడుఁ గృశత్వమునం బ్రభఁ గాంతు రిద్ధ
రన్॥ 3౫_ ఉ॥ చేరెడు కండు నెప్పుడఁబడి చిక్కుచుఁ జేరెడు శాలిధాన్య
మే - కోరునతండు పిమ్మట వసుంధర ధనోన్నతుఁడై వసుంధరం - జూచి కీ
పాటిగాఁదలఁచు భూరిధ సాధ్యులఁ జొప్పనేకమై - గౌరవమున్ లఘుత్వ
మును గైకొను వస్తువులందు నెల్లడన్॥ 3౬_ తే॥ సత్యమనృతంబు పరుషో
క్తి సరసభాష - హింస దయ యుదయయు లోభంబునీగి - కనక సంగ్ర
హవ్యయములు గలిగి వార - రమణి కైవడి బహురీతి రాజనీతి॥ 3౭_ తే॥
తరణి తేజుఁ బిదుకంగఁ దలఁచితేని - జనులఁ బోషింపు మధిప వత్సముల
మాడ్కి - జనులు పోషింపఁబడుచుండ జగతి కల్ప - లత కైవడిం గురియ నక
లఫలంబులోనఁగు॥ 3౮_ తే॥ ఆశ్రయించుగీర్తి యనుభూమి రావణంబు -
దానమును భోగమిత్రి సంతానములు - మద్గుణంబులు కలుగ పోయిన
లయ్యెందు - వానిఁ గొల్చిన ఫలమేమి యనుమతిశా॥ 3౯_చ॥ వనజభవుండు

నెనో్నరట వ్రాసిన సొమ్ము ఘనంబొ కొంచెమో - వినుడు సుభూమి కేగి
నలభించును మేరువంతం జేరం బోయినన్ - ఘనమగు నొకంబు రాదు కడుదై
న్యమును మానుధనాఢ్యులందున - న్వనిధి నూతం ముంచ్చముగ వారిగ పెం
చుచుటంబు సూనుమా। ౨౦.

గుణప్రశంస.

తే॥ కాంచనము లేని కులహీను బాగుగాం దెలిమి - ధరణ ఘూనింర ధన
వాంఛబంధు నాథు। జనములందు సహిష్ణుత్వమున గజగతిం। బరికృతి
సిద్ధంబులివి దుష్టనికరమునకు॥ ౨౧. తే॥ విద్య చే భూషితుండయి తెలయు
చున్నం। తొడరుపజ్జింతనుసు విరాపుర్జనుండు। చానమాణిక్య భూషిత
శస్త్రమన్న। కంబయిననసన్న గము భయంకరము గాదె॥ ౨౨. శా॥ హీ
రమ్ముం జడుగాంగ సువరితుని మాయింగా శుచింధంభిగా। శూరున్ నిర్దయుం
గాము నిర్వమతింగా శ్రోత్రియ పిరియాలాపుని। స్వాకుంగా బలవంతు గ
ర్వితునింగా సద్వక్త వాచాలుంగాం। గూరుండున్ సునీ గుణంబు దూరితా
రూఢంబుం జేయుంగదా॥ ౨౩. చ॥ వగంగొను లోభము జిహ్వసభావము
సత్యము చిత్తశుద్ధియుం। దగుసుజనత్వమున్ సుమహితత్వము విద్యయు
లోకనిందయుం। దగిలిన దుర్గుణంబు దురితంబు దపంబును దీర్ఘసేవ భృ
త్యగణము సొమ్ములున్ ధనచయంబును జాపును వేఱయున్న దే॥ ౨౪. చ॥
దినమలినాంగుడైన హిమదీప్తియుం బ్రియమున దప్పనాతియున్।
వనరుహ శూన్యమౌ కొలను వర్ణితరూప నిరక్షరాస్యమున్। ధనపరుం
డైన రాజు సతతంబున లేమినిగుందు సాధువుం। జనపతి చెంత దుర్జనుడు
శల్యము లేడివి నామనంబునన్॥ ౨౫ - క॥ మనుజులలో నెవ్వండు దగ
దనవాడను వాడు దుష్టధరణీశునకుం। దనకళలు వేరిలిమి వేరి త్వాడు।
జనునితను వృంగాల్పవాయుసఖుండుదయుండై॥ ౨౬. ఉ॥ మానము
చేతమూకయు సమంచిత వక్త పరిహాసి చెంగటం। బూనివసిం పదిట్టత
మమూదట వర్వ్యెగ నూడనేని శా। లీనుండు కామ్రభీరుడై పలిప్తుం మువారి
మిలేని బుటుభూ। జాసుల సేవ దుష్కరము సాధ్యము తోగుల క్తైనసిద్ధ
రక్॥ ౨౭ - చ॥ ఖులుబుగు వాచల దుర్కని కాన సమర్థుల బేశావర

ర్గళగతియైన కృష్ణసజకమణము విస్తృతిపాలొనర్చసి । శ్చలదుణ
వైరమైవిధివశంబున సంపదగాంచిత్రుళ్లుచున్ । మెలఁగుస్ర పాలుదే
శమున మేలులభించు నెమ్మెట్టివారికిన్ । ౪౮ - తే। మొదలఁజూచినఁగ
డుఁగొంచెపిదపఁగులుచ । యాదిఁగొంచెముతరువాతనధికమగుచుఁ ।
దనరుదినపూర్వపర భాగజనితమైన । చాయపోలికఁగు జనసజ్జనుల
మైత్రి ॥ ౪౯ - తే॥ కసవుచేనీటిచే మోదకలనచేత - బ్రతుకుమృగ
మీనసజ్జన ప్రకరములకు - శబరకైవర్తసూచక జనులుజగతిఁ । గా
రణములేనిపగవారు గారెతలఁప ॥ ౫౦ ॥

## ౬-సుజనపద్ధతి.

మ॥ సుకృతిశ్రేష్ఠులగోష్ఠియుంబరగుణస్తోమంబునంబ్రీతి దే । శిక
సంసేవయు విద్యయందురుచిస్వస్త్రీకేళిలోఁ గాపవా । దకథాభీతియు విష్ణు
భక్తి దమనోద్యచ్ఛక్తియున్ సాధుదూ । షకసాంగత్యవిముక్తియుంగల
మనీషావంతులంగొల్చెదన్ ॥ ౫౧-ఉ॥ ఆపదలందుధైర్యగుణమంచితసం
పదలందుఁదాల్మియున్ । భూపసభాంతరాళమునఁ బుష్కలవాక్చతురత్వ
మాజిబా । హాపటుశక్తియున్ యశమునందనురక్తియువిద్యయందువాం
ఛాపరివృద్ధియుం బ్రకృతిసిద్ధగుణంబులు సజ్జనాళికిన్ ॥ ౫౨-చ॥ కరమున
నిత్యదానము ముఖంబున సూనృతవాణియూఁదలం - గురుచరణాభివాద
నమకుంఠితవీర్యముదోర్యుగంబునన్ । పరహృదయంబునన్ విశదవర్తన
మంచితవిద్యవీనులన్ । సురుచిరభూషణంబులివి శూరులకున్ సిరిలేనియ
ప్పుడున్ ॥ ౫౩-మ॥ పరహింసాపరకీయవిత్తహరణాభావంబుసత్యవ్రతా
వరముందానపరత్వ మన్యజన కాంతాయుక్తిమూకత్వమున్ । బహుతృ
ష్ణాజనభజనంబుగురునమస్త్వంబునుం బ్రాణిభృ । త్కరుణాశాస్త్రసమ
గ్రసద్విధులుభద్రప్రాప్తికిన్మార్గముల్ ॥ ౫౪-తే॥ సంపదలుగల్గుతఱిమహా
జనులహృదయ । మభినవోత్పల కోమలంబగుచు వెలయు । నాపదలువొం
దునపుడు మహామహీధ । రాశ్మసంఘాతకర్కశంబయితనర్చు ॥ ౫౫-మ॥
అసమానప్రియనీతివర్తనముప్రాణాంతంబునందున్ మలీ । మసమౌగ్రా
హ్యముదుష్టయాచనమసంపత్ప్రార్థనాభావమున్ । వ్యసనావాప్తిస్థై

ర్యయుంబు భజనాత్యం తానుకూలస్వభావో । యసిధారావ్రతచర్యనె
వ్వఁడు మహార్య శ్రేణికిఁ దెల్పరో॥ ౨౬-మ॥ పౌనఃపున్యదానముగు ప్ర
మర్థిభవనంబుం జేరువో సంభ్రమో । ల్లసదుత్థానవిధానముం బ్రియము వి
ధుల్గావించి మానంబురా । జసభన్మిత్రకృత ప్రకాశనముగు తాస్కర్మవై
ముఖ్యమిదా । యసిధారావ్రతచర్యయెవ్వఁడుమహార్య శ్రేణికిం దెల్పరో॥
౨౭-ఉ॥ నీరముతప్తలోహమునసల్పియనామకమైనశించునా । నీరమెము
త్యమ్మట్టునలినీదళ సంస్థితమై తనర్చునా । నీరమెశుక్తిలోఁబడిమణిత్వముఁ
గాంచు సముంచితప్రభం । బౌరుషవృత్తులిట్లధముమధ్యము నుత్తముఁ
గొల్చువారికిన్॥ ౨౮-చ॥ జనకునిఁబాలుఁగడుఁబ్రసన్నునిఁజేయునతం
డు పుత్రుఁడే । వనితయెలంగుభర్తృవశవర్తినియై యదిసత్కళత్రమే ।
జనుఁడువిపత్తిసౌఖ్యసదృశక్రియుఁడాతఁడు మిత్రుఁడీత్రయం । బునుజగ
తిన్ లభించుఁగడుఁబుణ్యముఁ జేసిన యట్టివారికిన్॥ ౨౯-చ॥ నతులగుచు
న్మహోన్నతిఁ దనర్చుచు నన్యగుణోక్తిచేగుణో । న్నతిఁబ్రకటించుచుం
బరజన ప్రియకార్యసమర్థతన్ స్వమం । చితనిజకార్య సంగ్రహముఁ జేయు
చునిష్ఠురవాదులన్ క్షమా । ధృతినిరసించుచున్వరగు ధీరులుపుణ్యులుగా
రెయ్యెడన్॥

## ౭-పరోపకారపద్ధతి.

తే॥ తరువులతిరసఫలభారగురుతఁగాంచు । నింగివ్రేలుచునమృత
తోయంబు మేఘుఁ । డుద్ధతులు గారుబుధులు సమృద్ధిచేత । జగతినుప
కర్తలకునిది సహజగుణము॥ ౩౦-తే॥ అమరుఁజెవి శాస్త్రమునగుండల
ముచేఁగాదు । వలయముననొప్పదివిచే వెలయుఁబాణి । యురుదయాఢ్యుల
మేనుపరోపకార । కలనరాజిల్లుఁగంధంబుపలనఁగాదు॥ ౩౧-తే॥ ద్యు
మణిపద్మాకరమువికచమ్ముగఁ జేయుఁ । గుముదహర్షంబుఁగావించు నమృ
తసూతి । యర్థితుఁడు గాకజలమిచ్చునంబుధరుఁడు । సజ్జనులుగారెపర
హితాచరణమతులు॥ ౩౨-మ॥ తమకార్యంబుఁబరిత్యజించియుఁ బరార్థ
ప్రాపకుల్సజ్జనుల్ । దమకార్యంబు ఘటించుచుంబరహితార్థవ్యాపృతు
ల్మధ్యముల్ । దమకై యన్య హితార్థఘాతుకజనుల్ దైత్యుల్ స్వభావాన్మ

ర్థభం । గముఁగావించెడువార లెవ్వరో యెఱుంగరె శక్యమేయేరికిన్॥ ౧౪-తే॥ అఘమువలన మరల్చుహితార్థకలితుఁ । జేయుగుహ్యంబుదాచుఁబోషించుగుణము । విడువఁడాపన్ను లేవడివేళనిచ్చు । మిత్రుఁడీలక్షణంబుల మెలఁగుచుండు॥ ౧౫-ఉ॥ క్షీరముమున్నునీటికొసఁగెన్ స్వగుణంబునుదన్నుఁజేరుటన్ । క్షీరముఁదప్తమౌటఁగనిచిచ్చురికెన్ వెతచేజలంబుదు । ర్వారసుహృద్విపత్తిఁగనినప్పాఁజొరంజనెదుగ్ధమంతలో । నీరముఁగూడిశాంతమగు నిల్చుమహాత్ములమైత్రియీగతిన్॥ ౧౬-చ॥ ఒక యెడఁ బవ్వళించు మతియొక్కెడన్ వసియించురాక్షస । ప్రకరము లొక్కచోనడఁగుఁబర్వతసంఘములొక్కెడన్ బలా । హకములతోడ నుండుబడబాగ్నియువిస్తృతమూర్జితంబునుం । బ్రకట భరక్షమం బగుచు భాసిలునౌరసముద్రమెంతయున్॥ ౧౭-చ॥ వితతజగద్భరంబుఁదన వీఁపునఁదాల్చినకూర్మనాథుఁడున్ । సతతముచంద్ర భాస్కరుల చక్రముఁద్రిప్ప ధ్రువుండు సజ్జనుల్ । ప్రతిభనజాండజంతు ఫలరంధ్రవసన్మశకంబులట్లనిం। దితవిఫలార్థసంగతిజనించినశించుఁదదన్యజంతువుల్॥ ౧౮॥ శా॥ ఆశాసంహరణంబునోర్మియుమదత్యాగంబుదుర్దోషవాం । ఛాశూన్యత్వముసత్యమున్ బుధమతాచారంబుసత్సేవయున్ । వైశద్యంబును శత్రులాలనముమాన్య ప్రీతియుం బ్రశ్రయ । శ్రీశాలిత్వముదీనులందుఁ గృపయున్ శిష్టాళికిన్ ధర్మముల్॥ ౧౯-చ॥ హృదయవచశ్శరీరములనెంతయుఁబుణ్యసుధాప్రపూర్ణులై । ముదముబహూపకారముల మూఁడుజగంబులకున్ ఘటించుచున్ - వదలకసాధుసద్గుణలవంబులుగొండలుసేసి మెచ్చుచున్ - మదినవికారియుక్తులగు మాన్యులు గొందఱు వొల్తురిద్ధరన్॥

### ౮-ధైర్యపద్ధతి-

తే॥ తనిసిరే వేల్పులుదధిరత్నములచేత - వెఱచిరేఘోరకాకోలవిషముచేత - విడిచిరేయత్నమమృతంబు వొడముదనుక - నిశ్చితార్థంబు వదలరునిపుణమతులు॥ ౨౦-శా॥ ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాససంత్రస్తులై - యారంభించి పరిత్యజింతురు విఘ్నాయత్తులై మధ్యము - ధీరుల్విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై

ప్రారంభార్థములుజ్జగింపరుసుమీ ప్రజ్ఞానిధుల్గావునన్॥ ౨౨-మ॥ ఒకచో
నేలను బవ్వళించునొకచోనొప్పారుఁబూసెజ్జపై - నొకచోశాకములార
గించు నొకచోనుత్కృష్టశాల్యోదనం - బొకచోఁగంతధరించునొక్కొక
తఱిన్ యోగ్యాంబరశ్రేణిలె - క్కకురానీయఁడుకార్యసాధకుఁడుదుః
ఖంబున్ సుఖంబున్ మదిన్॥ ౨౩-శా॥ నీతిప్రౌఢవిహారులైననిపుణుల్నింది
పనీమెచ్చనీ - ఖ్యాతింజెందినసంపదల్నిలువనీగాఢంబుగాసాగనీ - ఘాతంబ
స్వాఁడపొందనీనియతిమైకానీయుగాంతంబునన్ - నీతిశ్లాఘ్యపథంబుఁదప్పరు
గదానిత్యంబుధీరోత్తముల్॥ ౨౪- మ॥ మానవతీ కటాక్ష శితమార్గణము
ల్వీదలింపఁ జాలవె - వ్వానిమనంబు కోప మయవహ్నిదహింపదులోభ
పాశసం - తానముమాల్యచందనవితానములున్ వెతసేయనోపకె -
వ్వాని వశంబునన్ మెలఁగువాఁడుజయించుజగంబులన్నియున్॥ ౨౫-తే॥
నియతిచే తఁగదర్థితుండయినధైర్య - పరుని ధైర్యగుణంబుమాన్పంగఁద
రమె - క్రిందు సేయంగఁబడినట్టికృణపథుని - కీలలెందైనమీఁదుగాఁగ
రలుఁగాదె॥ ౨౬-చ॥ ఉరుతరపర్వతాగ్రముననుండి దృఢంబగురాతిమీఁద
న - త్వరముగఁద్రెళ్లికాయము హతంబుగఁజేయుట మేలుగాలివిమే-
పరిదారవాతగేలిడుటబాగు హుతాశనమధ్యపాతమున్ - వరమగుఁజా
రుశీలగుణవర్జనమర్హముగాదుచూఁడఁగన్॥ ౨౭-చ॥ అతనికి వార్ధికుల్యాయ
గునగ్నిజలంబగుమేరుశైలమం - చితశిలలీలనుండుమదసింహము జింకతె
అంగుఁదాల్చుఁగో- పితఫణిపూలదండయగుభీష్మవిషంబుసుధారసంబగున్
క్షితిజనసమ్మతంబగుసుశీలమదెవ్వనియందు శోభిలున్॥ ౨౮- తే॥ ఖండితంబ
య్యుభూజంబువెండిమొలుచు - క్షీణుఁడయ్యునభివృద్ధిఁజెందుసోముఁ -
డివ్విధమునవిచారించియొకలు దెగిన - జనములకుఁదాపమొందరు సాధుజ
నులు॥ ౨౯-ఉ॥ జానుగభూతికిందొడవు సజ్జనభావముశౌర్యలక్ష్మికిన్- మా
నమునీతివిద్యకుశమంబు సుబుద్ధికివిత్తవృద్ధికిన్ - దానముదాక్షిణ్యశక్తునకుధ
ర్మనిరూఢియదంభవృత్తికిం - బూనికతోడసర్వగుణభూషణమెన్నఁగ శీ
లమేసుమీ॥ ౩౦॥

## ధైర్యపద్ధతి.

చ॥ [illegible] - సు

భవనంబుఁ గోట సుధాసూదనుఁడుఁ గాసయి దోడు దంతి ది - క్కరిపతి గాఁగ నొ
ప్పు బలఘాతియు దాయలకోడె నాజిలో - శర్ణము దైవమే పురుషశక్తి నిరర్థ
క మెన్ని భంగులన్॥ ౮౧-ఉ॥ రాతిరి మూషకంబు వివరం బొనరించి కరండ
బద్ధమై - భీతిలి చిక్కి యాస చెడి పెద్దయుడస్సిన పాము వాతనెం - పాతముఁ
జెందెదాఁకఁ దిని పాము దొలంగె బిలంబుత్రోవనే - యేతఱి హానివృద్ధులకు నె
క్కటి దైవము కారణంబగున్॥ ౮౨-క॥ కందుకము వోలె సుజనుఁడు - గ్రిం
దఁబడి మగుడ మీఁదికి న్నెగయు సుమీ - మందుఁడు మృత్పిండము వలెఁ -
గ్రిందఁబడి యడఁగియుండుఁ గృపణత్వమునన్॥ ౮౩-మ॥ ధరకల్వాటుఁడ
కండు సూర్యకరసంతప్తప్రధానాంగుఁడై - త్వరతోడన్ బరువెత్తి చేరి నిలి
చెం దాళద్రుమచ్ఛాయఁద - చ్చిరముం దత్ఫలపాతవేగమున విచ్చెన్ శబ్ద
యోగంబుగా - బోరి దైవోపహతుండు వోవుకడకుం బోవుం గదా యాప
దల్॥ ౮౪-తే॥ ఫణులు గజములు పక్షులుఁ బట్టువడుట - రవిసుధాకరులకునై
న రాహుబాధ - బుద్ధిమంతుల లేమియుఁ బొసఁగఁ జూచి - విధి బలాఢ్యుఁడ
టంచు భావింతు మదిని॥ ౮౫-క॥ గుణమణిఖనియగు పూరుష - మణి ధరణికి ర
వణముగ నమర్చ్చిన విధియా - గుణవంతుని వేఁసదు నిమిన - గుణహీనునిగాఁ
గ నెన్నుకొనరే ధాతస్॥ ౮౬-చ- శతభిషగాఢ్యుడున్ సతతశంభువతంస
మునయ్యు నోషధీ - తతులకు నాధుడయ్యును సుధారసశేవధియయ్యు దాం
కా - పతితనరాజయక్ష్మభవబాధల బాపగ నోపఁడక్కటా - హాతవిధికృ
త్యమెవ్వనికినైన జగంబున దాటవచ్చునే॥ ౮౭-చ॥ కలితవిపత్తిదండపదఘట్ట
న సేయుచు మన్నుకైవడిన్ - ఖలుడు విధాత పిండితముగా నొనరించి నితాంత
చింతయన్ - బలితపు సారెపై నిలిపి పాయక డెందము ద్రిప్పుచున్నవాఁ - డల
మికులాలురీతి దెలియంగలవారమె యేమి సేయునో॥ ౮౮-చ॥ దొసఁగులు
వచ్చువేళ గుణధుర్యుల ధైర్యగుణంబు సర్వముం - బసచెడునంచుఁ జూచెదవు
పాపపు దైవమ యీదురాగ్రహా - వ్యసనము మానుమాను ప్రళయంబున
వీతనిజక్రమంబులై - ససి చెడ వించుకంతయును సాగరముల్ కులపర్వతంబు
లున్॥ ౮౯- తే॥ ఎవ్వనికి నిజ్జగంబున నెంత ఫలము - దైవకృతమగునది వాం
ఛ్రదక్షకతని - గారణముగాదు పెనుఁబాపుఘనునిఁ జేతు - చాతకము వా
తఁబడుచుఁ బ్రజకృతముగు॥ ౯౦- తే॥ రాత్రిదంపుచుఁ జేయంబరశకలమున -

కష్టంబడెనంతె యంబరఖండమునను - పగటనినుఁడును గప్పంగఁబడియె సౌర
ధీరతా గళత్యమెన్నంగ వేరి కద్ది.

## ౧౦-కర్మపద్ధతి.

చ॥ శిథిలత నేని భక్తి నతి సేయుదు వేల్పుల కాని వారలున్ - విధివ
శవర్తులా విధియు విశ్రుత కర్మఫలప్రదాత య - య్యధికఫలంబు కర్మవశమట్ల
గుటం బనియేమి వారిచే - విధికధికంబుగ వర్మమని వేమఱు మ్రొక్కి భజిం
తుఁ గర్మముల్॥ ౯౧-చ॥ నలువ కులాలు భంగి నలిన ప్రభవాండమునందు దే
నిచేఁ-నిలిచెద శావతార వననిష్ఠితుఁ డయ్యె మురారి దేనిచేఁ బెలుచఁగ పాలహ
స్తుఁడయి భిక్షుకుఁడయ్యెఁ బురారి దేనిచే నలరవి దేనిచే దిరుగు నాభుసకర్మము
వంద్యమేకదా॥ ౯౨-మ॥ ఖలునిన్ సజ్జనుగా గమూర్ఖజను సంఖ్యావంతునింగా
దాయలసన్మిత్రులఁ గానగోచరముఁ - బ్రత్యక్షంబుగాఁ బ్రాణిహృత్కా-
లనంబైన మహావిషంబమృతముంగాఁ జేయు సత్కర్మము - జ్వలసిష్ఠానిధి
వైభజింపుము వయస్యా వాంఛితార్థాసిక్తిన్॥ ౯౩-చ॥ లలితనికేతనిప్రియవి
లాసవతీధవళాతపత్రిస । ద్విలసిత వైభవంబనుభవింపఁ బడుర్ సుకృతాను
వృత్తిచేఁ - జెలువగు పుణ్యకర్మము నశించిన నంగజసంగరత్రుటి - స్ఖలిత
గుణోరుమౌక్తికని కాయములట్లు దొలంగు సంపదల్॥ ౯౪-తే॥ సగుణ నిర్గు
ణకార్యములు సలుపు సుమతి - చేతఁ బరిణతి గడుఁ బరీక్షింపఁబడును - బరుష
కర్మవిపాకంబు ఫలము దనుక - హృదయము దహించు శల్యంబు రీతి జగతి॥
౯౫-మ॥ చెలువారన్ ఘటంబునందతఁడు సుశ్రీఖండఖండంబులం - దిలపి
ణ్యాకము వండె నారు గలకర్ధిన్ సప్తపర్ణావృతుల్ - నిలిపెన్ జిల్లెడు దూదికై
పుడమి దున్నెం బైడి నాఁగేళ్లని - మ్ములఁ గర్మక్షితిఁ బుట్టియెవ్వఁడు దపంబు ల్సే
యఁడ పాప్రజ్ఞతన్॥ ౯౬-తే॥ రమ్యరూపంబు విద్యయు రాజసేవ । గులము శీ
లంబుఁ జాలవు ఫలమొసంగఁ - బూర్వపుణ్యసంచిత భాగ్యములు ఫలించుఁ -
గాలమునఁ బనసాది వృక్షముల కరణి॥ ౯౭॥చ॥ సలిలము జొచ్చినం గనక శైల
ముఁ జేరిన వైరివీరులం - గెలిచిన రాజసేవఁ దిలకించిన వేదముల భ్యసించినం -
గళల తెఱంగెఱింగిన ఖగత్వముఁ - దాల్చినఁ గర్మవిఘ్నతాకలన విభావ్యమైన
పనిగాదు వినాశము లేదు భావికిన్॥ ౯౮॥క॥ కాననమున రణమున సలి - లా
నలశిఖు మధ్యమున మహాబ్ధిన గాగ్రి - స్థానమున మత్తునిద్రితుం బూనికతోఁ
బూర్వపుణ్యములు రక్షించున్॥ ౯౯॥తే॥ భవనమున బూర్వసంభృత పుణ్య
రాశి - యగుచున్నదయంబు గాంచిన సుగుణనిధికి వసము పురమగుఁ బరుసు
ల్సుజనముగుదు - రవని నిధిరస్నపర్పూర్ణ యయుఁ ఫలించు॥ ౧౦౦.

మ॥ యమునానీలసరోజసారభరసవ్యాసంగి భంగీకులో - పమకం
ఠదృత్తిలిప్తశేషభుజగప్రాలంబ్యజాంబూనదా - దిమహాకార్ముకరూఢ
గూఢ పదమోక్షసంప్రయుక్తత్రిప్రి - క్రిమశాతాంబకపాతితాంబరచర
క్రియాత్పురాట్టాలకా.

క॥ సుమనోనాయకశసంభృత - సుమనోద్ధృతపదసరసిజసూనభవా
సీ సుమనోహారసురనిర్ఝర - సుమనోదామార్హజాటజూటోద్దేశా॥

గద్యము.

ఇదిశ్రీమదుమా మహేశ్వరకరుణాకటాక్షవీక్షావాత్రీ శ్రీమదేనుఁ
గులక్ష్మణకవిరాజపౌత్రతిమ్మనార్యపుత్రవివిధవిద్వజ్జన విధేయలక్ష్మణకవి
నామధేయప్రణీతంబయిన సుభాషితరత్నావళి కావ్యంబునందు నీతిశతకం
బునమూర్ఖపద్ధతియువిద్వత్పద్ధతియు శౌర్యపద్ధతియు నర్థపద్ధతియు దుర్జన
పద్ధతియుసుజనపద్ధతియుఁ బరోపకారపద్ధతియు ధైర్యపద్ధతియుదైవ పద్ధత
యుఁగర్మపద్ధతియు ననుపదిప్రకరణంబులు గలప్రథమాశ్వాసము.

సంపూర్ణము.

---

సీ॥ శ్రీనాథయోగీంద్ర సేవితగోవింద । వైకుంఠ పరమాత్మ వాసుదేవ
కేశవమురహారి శార్వాణవందిత । నారాయణాచ్యుత నారసింహ
ప్రద్యుమ్నకంసారి పద్మనాభయుపేంద్ర । హరికృష్ణవామన అంబు
జాక్ష
శౌరిహృషీకేశ శార్ఙ్గపీతాంబర । అనిరుద్ధ పురుషోత్తమాదిపురుష
గీ॥ విశ్వరక్షక విశ్వేశవిశ్వభరిత
శాశ్వతానంద భైరవ శ్యామరూప
శ్రీమనోనాథ మాధవశ్రీయనంత॥
సీ॥ పాలమున్నీటిలో ఫణిరాజుశయ్యపై । యోగనిద్రాలీల యున్నవాని
కోటిసూర్యప్రభా మేటికిరీటముల్ । వేయుమస్తకముల వెలయువాని
కౌస్తుభమణియును కర్ణకుండలములు । కమలనేత్రంబులు గలుగువాని
సిరియునుభూదేవి చరణంబులొత్తంగ । కరుణారసచాల గలుగువాని

గీ। వలగునుతియింతు ధ్యానింతు తగభజంతు
నన్నుగృపతోడ బ్రోవుమీ నాథనాథ
శ్రీమనోనాథ మాధవ శ్రీయనంత॥

సీ॥ ఆదినారాయణ ఆత్మపరాయణ । కేశవాచ్యుతహరి వాసుదేవ
శ్యామలాంబుధివర్ణ కామితార్థప్రదా । సామగానప్రియా సదయ హృదయ
భక్తరక్షామణి పరమాత్మ పరమేశ । దేవజగన్నాథ దేవదేవ
గీర్వాణసన్నుత గీర్వాణవందిత । నీరజలోచన నిగమవినుత

గీ॥ లోకనాయక సద్భక్తలోకవరద
పుండరీకాక్ష నన్నుకృప బ్రోవుమయ్య
శ్రీమనోనాథమాధవశ్రీయనంత॥

సీ॥ దేవజగన్నాథ దివ్యగోవర్ధన ।ఖగరాజవాహన కలుషదహన
పంకజలోచనభవబంధమోచన । దారిద్రభంజనదైత్యహరణ
సన్మునిపాలన సద్ధర్మశీలన । కరిశాపనాశన యురగశయన
వసుదేవనందన వాసీశవందన । కాళిందిమర్దన కలుషదహన

గీ॥ పరమపావన త్రిభువనపారిజాత
దీనమందార నన్నుబ్రోవదిక్కునీవె
శ్రీమనోనాథ మాధవశ్రీయనంత॥

సీ॥ మాధవనీకథా మాధుర్యమునుగ్రోలు । నాలుకనస్మృతంబు లాడని యకు
వైకుంఠనిలయమీ వర్ణనముల్ వినునాడు । వీనులదుష్కథల్ వినగ నియకు
కమలాక్షమీపాద కమలముల్ సోకునా । కన్నులపరసతుల్ గానని యకు
శౌరిమీనిలయంబుబారదోలెడునాడు । చిత్తంబునను పరచింతలిడకు

గీ॥ ఘోరదురితంబు లికనన్ను జేరనియకు
ఆయురారోగ్యములు కృపసేయువయ్య
శ్రీమనోనాథ మాధవ శ్రీయనంత॥

సీ॥ కౌండిన్యసతినోము కానుకసోలేదు । నాకల్పించిన నొప్పినావు
కోరికుచేలుఁడు కొంణితెడటుకులుదెచ్చి । యిచ్చినసంపదలిచ్చినావు
పాంచాలియున్నుసీకుబలుసుకూరయునీళ్లు । బోసినకరుణతో గాచినావు
సగమేసికొరికియు। శబరితెచ్చినపండ్లు । భక్షించియుమెరక్షించినావు
గీ॥ భక్తవత్సల పంచభక్ష్యాన్నములను
అర్పణముచేయగా ముదమొందినావు
శ్రీమనోనాథమాధవ శ్రీయనంత॥

సీ॥ గ్రాహంబుచేజిక్కి కడుడస్సి మొఱబెట్టి । గజరాజు యాపదగాచినావు
తండ్రిబాధకునోర్చితగమిమ్మునుతిచేయ । కరుణతో ప్రహ్లాదుగాచినా
వుఆపన్నుడై వేడ ఆవిభీషణునకు । మెచ్చిలంకారాజ్య మిచ్చినావు
కట్టినపుట్టముల్ కౌరవులొలువంగ । పాంచాలిదురవస్థ బాపినావు
గీ॥ గానశరణంబు వేడెద కమలనాభ.
అభయదానంబు కృపచేయవయ్య
శ్రీమనోనాథ మాధవ శ్రీయనంత॥

సీ॥ ధాతవుబ్రాతవుతల్లివి దండ్రివి । బ్రాతవుచెలివాత్మబాంధవుడవు
కావంగబ్రోవంగకర్తవుభోక్తవు। గణుతింపగామాకుఘనుడవీవె
యన్నియున్నవాడ నేననుచేర మెంచక । దీనరక్షణదయాదృష్టిచూడు
వేయుమోములు రెండువేలజిహ్వాలుగల। శేషుండుమిమ్మునుతిచేయలేడు
గీ॥ కడగిరుద్రుండు నీమాయ గానలేడు
యితరజనులకు నీరూప మెంచవశమె
శ్రీమనోనాథ మాధవ శ్రీయనంత॥

సీ॥ ప్రహ్లాదనారద బకదాల్భ్య శ్రీశుక । కశ్యపజమదగ్ని కణ్వాయత్రి
కపిలవేదివ్యాస కౌశికమాండవ్య । బలివిభీషణభృగు పరశురామ
హనుమంత రుక్మాంగ దాంబరీషార్జును । వాశిష్టవాల్మీక వాలఖిల్య
అక్రూరవిదురమార్కండేయ।బృహదశ్వశౌనకగార్గేయమానులెల్ల
గీ॥ మిమ్మునుతియింపజాలరు నెమ్మితోడ
నేను నుతియింప నేర్తునా నీరజాక్ష
శ్రీమనోనాథ మాధవ శ్రీయనంత॥

సీ॥ హృదయాస్త్ర మయమునలో దృఢముగక నేనాడు । మాట లేనీనామ మంత్ర
జపము
బాహుయుగ్మంబులబహువిధంబును జేయుపనులెల్ల మీదివ్యపాదపూజ
యిడుగక పుడమిపైనడచినయడుగులు । తిరుగుమీకు జేయుప్రదక్షిణములు
శయ్యపై వేడ్కతో శయనించుటెల్లను । ధరసాగిసాష్టాంగదండమిడుట

గీ॥ గాన దలంపుము వేడెద కమలనాభ
అభయదానము మాకిమ్ము శుభగచరిత
శ్రీమనోనాథమాధవ శ్రీయనంత
పద్మనాభ దయానిధే పరమపురుష.

క॥ కృష్ణపరమాత్మ యదుకుల క్షీరవార్ధి
పూర్ణచంద్రమ దేవకీ పుత్రవిబుధ
వినుత నారాయణాచ్యుత వేదవేద్య
భక్తజనపోష పరితోష పరమపురుషా,

దశరత్నములు సంపూర్ణము.

శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల కాకినాడ.

# ప్రకటనపత్రిక

ప్రకృతము మావద్దను మొదలుగు ముద్రాక్షరశాలలలో ముద్రింపు గ్రంథములలో అనేక తప్పులుండుటచేత చదువరులకు అనుపయోగముగునని యెంచి పండితులచేత తప్పులెన్ని ఒప్పులుగా పరిష్కరణ చేయించి మంచి కాగితములుంచి తెలుగున హెడ్డింగుటైపులతో అనేకరకముల శతకములును గొప్పమరితో స్త్రీలపాటలు 100 రకములును యింకా దండకములు కథలు ప్రబంధములు మున్నగునవి మాస్వంత ఆఫీసునందు ముద్రించుచున్నారము. వెలలు సరసముగానుండును. విశేషముకొనువారికి సరిఅయిన కమీషను యివ్వబడును రు 0-0-6 లేబిల్సు పంపితే సెట్లా గంపుదుము. తెలుగునను యింగ్లీషునను గ్రంథములు కూలికి అచ్చువేయుదుము.

ఇట్లు విధేయుండు,

మంగు వెంకటరంగనాధరావు.

**కాకినాడ పత్రివారివీధి మ్యానిసిపల్ నెం 1862రు పెద్దమసీదుకు పడమరవైపుయిల్లు**

శ్రీ నాగేశ్వర విద్యాసాగరముద్రాక్షరశాల.